క్లుప్తంగా

శింగరకొండ దర్శిని



అద్దంకి: శుభకృత్ నామ సంవత్సరం. దక్షిణాయణం పుష్య మాసం భరణి నక్షత్రం దశమి తిథి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు చేస్తారని శింగరకొండ దేవస్థాన ఏసీ సుభద్ర ఆదివారం తెలిపారు. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

నేడు ముక్కోటి ఏకాదశి

చీరాల అర్బన్: ముక్కోటి ఏకాదశి వేడుకలకు దేవాలయాలు ముస్తాబయ్యాయి. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని సోమవారం చీరాల పట్టణం, గ్రామాల్లోని ప్రాధాన్యత కలిగిన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, ఉత్తర ద్వార దర్శనాలు ఏర్పాటు చేస్తున్నారు. దేవాలయాలను రంగురంగుల విద్యుత్‌దీపాలతో అలంకరించి విశేష పూజలు చేయనున్నారు. దేవాలయాల్లో తెల్లవారుజాము నుంచే ఉత్తర ద్వార దర్శనాలు ఏర్పాటు చేయనున్నారు.

నేడు కేవీపాలెంలో గడప గడపకు..

బల్లికురవ: గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు మండలంలోని కొమ్మినేనివారి పాలెం గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, మండల పార్టీ కన్వీనర్ చింతల పేరయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు విధిగా హాజరుకావాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య హాజరవుతారని చెప్పారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం



పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

అద్దంకి రూరల్: విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని సంతమాగులూరు శాఖ గ్రంథాలయం లైబ్రేరియన్ బాదం విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

గోశాలకు గడ్డి కోత యంత్రం పంపిణీ



మిషన్‌ను అందజేస్తున్న రోటరీక్లబ్ సభ్యులు

అద్దంకి రూరల్: రోటరీ క్లబ్‌ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక విశ్వభారతి పాఠశాల ఎదురుగా ఉన్న గోశాలకు రూ.20 వేలతో గడ్డి కటింగ్‌చేసే ఎలక్ట్రిక్ మిషన్ నిర్వాహకుడు గోనుగుంట సుబ్బారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసరావు, కార్యదర్శి చిన్ని మురళీకృష్ణ, కోశాధికారి తమ్మన శ్రీనివాసరావు, దాతలు సంకాబాబు, చిన్ని మురళీ కృష్ణ, దివాకర్‌దత్తు, అద్దంకివీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముక్కోటికి ముస్తాబైన వెలుగొండ

కొనకనమిట్ల : జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెలుగొండ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు జరిపేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం వైకుంఠ ఏకాదశి నాడు పుణ్యక్షేత్రంలోని శ్రీలక్ష్మి అలివేలు మంగా సమేత వెంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు రానున్నారు. శాంతి కల్యాణం అనంతరం గ్రామోత్సవం జరుగుతుందని ఆలయ ఈఓ చెన్నకేశవరెడ్డి, కమిటీ చైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డి తెలిపారు. ముక్కోటి సందర్భంగా పలు సామాజిక కులాల అన్నదాన సత్రాల్లో భక్తులకు అన్నదానం జరుగుతుందని అన్నదాన సత్రాల కమిటీ నిర్వాహకులు తెలిపారు.

కోటా సత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు

బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్ల కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో, త్రిలోక పుణ్యక్షేత్రంలోని సాయిబాబా, వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో నూతన సంవత్సరం, ఆదివారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారికి అర్చనలు, సహస్రనామ పూజలు, కుంకుమ పూజలు, అఖండహారతి నిర్వహించారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

నూతన ఆశలకు స్వాగతం

- ఘనంగా 2023 నూతన సంవత్సర వేడుకలు
- సందడి చేసిన యువత
- నాయకులకు శుభాకాంక్షల వెల్లువ

చీరాల: నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను ఆదివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దేవాలయాలలో పూజలు, చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యువకులు శనివారం అర్ధరాత్రి 12 గంటలకు సంబరాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలను ఒకరికొకరు తెలుపుకున్నారు. 2023 నూతన సంవత్సర వేడుకలను ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్నిశాఖల అధికారులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేతో పాటుగా వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ వైఎస్సార్ సీపీకి, సీఎంకు అండగా నిలవాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చీరాల ఆర్డీవో పి.సరోజిని, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్లు జైసన్‌బాబు, రామసుబ్బులు, తహసీల్దార్లు జీవిగుంట ప్రభాకరరావు, సంధ్యశ్రీ, కమిషనర్ ఐసయ్య, డీఎస్పీ శ్రీకాంత్, సీఐలు, ఎస్సైలు, ఎంపీడీవోలు నేతాజీ, శర్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, పార్టీ నాయకులు, పలుశాఖల అధికారులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సునీత ఇంట వేడుకలు..

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతుల సునీతకు జెడ్పీటీసీలు బీ.తిరుమలాదేవి, ఎ.పద్మినీదేవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి నాయకులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పోతుల సురేష్, మల్లెల బుల్లిబాబు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కరణం బలరాం, వెంకటేష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



తాడేపల్లి కార్యాలయంలో బ్రహ్మానందరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు, నాయకులు

ఆమంచికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు..

వేటపాలెం: పందిళ్లపల్లిలోని మాజీ ఎమ్మెల్యే ఆమంచి స్వగృహంలో చీరాల, పర్చూరు నియోజకవర్గానికి చెందిన పలువురు రాజకీయ నాయకులు, అభిమానులు మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌ను కలసి పూల మాలలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీ బండ్ల తిరుమలాదేవి, మాజీ వైస్ ఎంపీపీ మార్పు గ్రెగోరీ, మాజీ మున్సిపల్ చైర్మన్, కర్నేటి రవికుమార్, బండ్ల వెంకటేశ్వర్లు, పర్చూరు నియోజకవర్గ నాయకులు, కారంచేడు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, దేవరపల్లి కృష్ణమోహన్, మాజీ జిల్లా డైరీ చైర్మన్ ఉప్పలపాటి చంద్రయ్య, యార్లగడ్డ రజనీ, దండా చౌదరి, ఎం పాపారావు, జి శివరాంప్రసాద్, మువ్వల రాంబాబు, బీ శ్యాంబ్, పలువురు సర్పంచ్‌లు ఎర్రాకుల రామకృష్ణ, కె వెంకటనారాయణ, ప్రత్తిపాటి వెంకన్న, కాపు శ్రీనివాసరావు, కొల్లా నాగేశ్వరరావు, చాట్ల ఆనందరావు పాల్గొన్నారు.

జగనన్నను రెండో సారి సీఎంను చేయడమే ధ్యేయం..

అద్దంకి: రాజకీయాల్లో ఉన్నంత వరకు నా ప్రయాణం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సాగుతుందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా బంగ్లారోడ్డులోని వేదికపై నిర్వహించిన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా నెరవేర్చిన మొనగాడు, మగాడు, దమ్మున్న ఒకే ఒక్క నాయకుడు సీఎం జగనే అన్నారు. మాయ మాటలు చెప్పి మూడు సార్లు గెలిచిన ఎమ్మెల్యే మూడున్నరేళ్లలో ఎప్పుడైనా కనిపించాడా? ఆయనకు అధికారం ముఖ్యం.. అధికారం ఉంటేనే వస్తాడు. అభివృద్ధి కోసం పార్టీ మారానని చెప్పుకుంటున్నాడని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు డాక్టర్ బాచిన చెంచుగరటయ్య మాట్లాడుతూ జగన్‌పై ప్రజలు మంచి నమ్మకంతో ఉన్నారు. తొలుత భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఉదయం శింగరకొండ నుంచి అద్దంకి బంగ్లా రోడ్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. బంగ్లా రోడ్‌లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు నాయకులను, కార్యకర్తలను అలరించాయి. హాజరైన వేలాది మందికి బంగ్లా ఆవరణలో అన్నదానం చేశారు. అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గరటయ్యను, చైతన్యను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

➤ జే.పంగులూరు మండలంలో ఎంపీపీ తేళ్ల నాగమ్మ, జెడ్పీటీసీ ఆర్ ప్రమీళ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి అందరికి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమణమూర్తి, మండల ఉపాధ్యక్షుడు యర్రం శ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిని వెంకటసుబ్బారావు, బూదవాడ గ్రామ ఉపసర్పంచ్ గాదే బ్రహ్మారెడ్డి, పంగులూరు గ్రామ సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం, రామారావు, జాగర్లమూడి సుబ్బారావు, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

➤ 2023 సంవత్సరం అందరికీ శుభప్రదం కావాలని బల్లికురవ మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ కోరారు. వేడుకల్లో భాగంగా ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, ఈవోఆర్డీ జీ. సీతామహాలక్ష్మి, మండల కన్వీనర్ చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ చింతల అంజలీ శ్రీనివాస్, మండల స్థాయి అధికారులు సెక్రటరీలు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

రామనాథంబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

పర్చూరు/మార్టూరు/చినగంజాం/కారంచేడు/యద్దనపూడి: అడుసుమల్లి గ్రామంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ రావి రామనాథంబాబు, డీసీఎంఎస్ చైర్మన్ రావి పద్మావతిని వైఎస్సార్ సీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం త్రివిక్రమ, అగస్త్యేశ్వరస్వామి వార్ల దేవస్థానం తరఫున నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో చెరుకూరు ఆలయ ఈఓ నాగయ్య, చెరుకూరు సర్పంచ్ పేరం సుబ్బారావు, వైస్ ఎంపీపీ పాలేరు వీరయ్య, పర్చూరు ఉపసర్పంచ్ గాదె సురేష్, వైఎస్సార్ సీపీ నాయకులు యర్రాకుల కాలేషా, జూపూడి మార్కు, తదితరులు పాల్గొన్నారు. ఇంకొల్లు మండల కన్వీనర్ బండారు ప్రభాకర్‌రావు మార్టూరు మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి, అడ్వకేట్ రవీంద్రనాథ్ రెడ్డి, నాయకులు రావి లీలా కృష్ణ నాయకులు పాల్గొన్నారు.

➤ మార్కెటింగ్ అండ్ కో ఆపరేటివ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి తాడేపల్లిలోని తమ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన సహకార మార్కెటింగ్ అధికారులు, ఉద్యోగులు ఆయనను ఘనంగా సత్కరించి బ్రహ్మానందరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. పర్చూరు నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు బత్తులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సైనిక సంక్షేమ డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకటరెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ సునీత దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న జెడ్పీటీసీలు, నాయకులు



ఆమంచికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



అద్దంకి: మాట్లాడుతున్న రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, పక్కన గరటయ్య



రామనాథంబాబుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు



అద్దంకి: శింగరకొండ నుంచి వస్తున్న భారీ బైక్ ర్యాలీ



బల్లికురవ: ఎంపీడీవోను సత్కరిస్తున్న కార్యాలయ సిబ్బంది



జే.పంగులూరు: కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



కారంచేడు: చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

రాష్ట్రస్థాయి పోటీలకు కొణిదెన విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న పీఈటీ, హెచ్‌యం, పీయంసీ చైర్మన్

బల్లికురవ: రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్‌కు కొణిదెన యజ్ఞనారాయణ మెమోరియల్ జెడ్పీహెచ్ విద్యార్థులు ఎంపికయ్యారు. శనివారం ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి శింగరాయకొండ మండలం మూలగుంటపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన బాలబాలికలకు అండర్–14, 17లో ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల పీఈటీ ఉదయభాస్కర్ రెడ్డి, హెచ్ఎం కేబీ వెంకటేశ్వరరావు ఆదివారం తెలిపారు. అండర్–14 వాలీబాల్ బాలికల విభాగంలో ఎం. హారిక, బాలుర విభాగంగా టీ. వెంకటేష్ జట్టు సభ్యులుగా, అండర్–17 బాలుర విభాగంలో ప్రాపబుల్స్‌గా డీ. దిలీప్, డీవీ అశోక్‌కుమార్ ఎంపికైయ్యారు. ఈనెల 11 నుంచి వారం రోజుల పాటు ఈ క్రీడా కారులకు కరేడు, నేరేడుపల్లిల్లో శిక్షణతో ఈ నెల 20 నుంచి కర్నూలులో జరిగే పోటీలకు తీసుకెళతామని పీఈటీ వివరించారు. క్రీడాకారులను పీఈటి, హెచ్ఎం, పీఎంసీ చైర్మన్ పీ. రామాంజనేయులు పాఠశాల స్థలదాతలు, కేవీ సుబ్బారావు, రాధకృష్ణమూర్తి అభినందించారు.

తైక్వాండో పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ



క్రీడాకారులను అభినందిస్తున్న వెంకటేష్

చీరాల రూరల్: రాష్ట్రస్థాయిలో నిర్వహించిన తైక్వాండో పోటీల్లో చీరాల క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరచి మూడు రజిత, రెండు కాంస్య పతకాలు సాధించారు. ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డలో స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల 66వ అండర్–14, 17 బాల, బాలికల పోటీలు నిర్వహించారు. పతకాలు సాధించిన వారిలో పి. స్టీఫెన్ జాన్ పాల్, సీహెచ్ జాహ్నవి, పి. మేరిస్టెల్లాలు రజిత పతకాలు సాధించగా ఎన్. ఇందు, ఎ. చంద్రికలు కాంస్య పతకాలు సాధించారు. పతకాలు సాధించిన వీరు కోచ్ సలావుద్దీన్‌తో కలసి చీరాల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్‌ను ఆదివారం స్థానిక ఐఎంఏ హాలులో మర్యాద పూర్వకంగా కలిశారు. దీంతో వెంకటేష్ క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కోచ్‌లు వెంకట ప్రసాద్, ప్రశాంత్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రేమ, క్షమగుణాన్ని అలవరచుకోవాలి

చినగంజాం: విద్యార్థులు బాల్యదశ నుంచే ప్రేమ, క్షమగుణాన్ని అలవర్చుకోవాలని సెంట్రల్ ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్ మేడికొండ సూరిబాబు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అంబేద్కర్ నగర్‌లోని 60 మంది సండే స్కూల్ విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో బాపట్ల సూర్యలంక సెంట్రల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ బొలిమెర నాగేశ్వరరావు, రైల్వే ఉద్యోగి చక్రపాణి పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న సూరిబాబు

పెంచిన పింఛన్‌తో అవ్వాతాతల్లో ఆనందం



నూతన పింఛన్ నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే కరణం,



జాగర్లమూడిలో నూతనంగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేస్తున్న అమ్మిరెడ్డి

చీరాల/వేటపాలెం: రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భారమైనప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం హామీని నిలబెట్టుకుని పింఛన్ పెంపుదల చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. ఆదివారం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో లబ్ధిదారులకు పింఛన్ అందించారు. అనంతరం పెంచిన పింఛన్ రూ.2750 లబ్ధిదారులకు అందించారన్నారు.

యద్దనపూడి: జాగర్లమూడిలో నూతనంగా మంజూరైన 14 మంది లబ్ధిదారులకు బాపట్ల పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి తమ్మా అమ్మిరెడ్డి పింఛన్లు పంపిణీ చేశారు.

వేటపాలెం: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి రుణపడి ఉంటామని పింఛన్‌దారులు పేర్కొన్నారు. మండల పరిధిలోని దేశాయిపేట–4 సచివాలయం పరిధిలోని విజయనగర్ కాలనీలో లబ్ధిదారులు సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వలంటీర్ లోకేష్‌కుమార్ పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

అద్దంకి రూరల్: వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలయ్యాయి. చీమకుర్తి నుంచి వైదనకు వెళ్తున్న యువకుడు విగ్నేష్ మార్గమధ్యంలోని అద్దంకి నార్కెట్‌పల్లి నామ్ రహదారిపై నున్న మండలంలోని చినకొత్తపల్లి వద్దకు రాగానే బైకు అదుపు తప్పి పడటంతో గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మరో ప్రమాదంలో సంతమాగులూరు వైపునుంచి ఒంగోలు వెళ్తున్న కారు ఆదివారం నామ్ రహదారిపై తున్న మండలంలోని శ్రీనివాసనగర్, చినకొత్తపల్లి గ్రామాల మధ్యలో అదుపుతప్పి బోల్తా కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న సంపత్‌కు గాయాలవటంతో 108 వాహనంలో అద్దంకి వైద్యశాలకు తరలించారు.

బస్సు దిగుతూ కిందపడ్డ మహిళ..

ఆదివారం హైదాబాద్ నుంచి అద్దంకి వచ్చిన మహిళ కె. సులోచన బస్టాండ్‌లో దిగింది. అక్కడ నుంచి వేరే బస్సు ఎక్కేందుకు ఇంకొల్లు బస్టాప్‌కు వెళ్తూ మెట్లమీద కాలుజారి కింద పడింది. కాలుకు తీవ్రగాయం అవటంతో 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

వైఎస్సార్ టీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

పర్చూరు: బాపట్ల జిల్లా శాఖ వైఎస్సార్ టీఎఫ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను బాపట్ల డీఈవో కార్యాలయంలో డీఈవో రామారావు చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం డీఈవోకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జా సురేష్, దండమూడి శాంతారావు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కట్టా సుబ్బారావు,రాష్ట్ర కౌన్సిలర్ కేఎస్.సీ హరిప్రసాద్, ఉపాధ్యక్షులు సీ వెంకటేశ్వర్లు, కార్యదర్శులు పి.ఉదయభాస్కర్, చీరాల మండల ప్రధాన కార్యదర్శి రేణుకారావు, షేక్ బాజీవలి, తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు: అమ్మ ఆశ్రమం క్యాలెండర్‌ని జెడ్పీ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకుడు చందు, సెక్రటరీ తన్నీరు శ్రీనివాసరావు, సర్పంచ్ బీ సునీతాబాయి, రాజానాయక్, పార్లమెంట్ వైఎస్సార్ సీపీ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు గద్దం మస్తాన్‌వలి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో మార్టూరు ప్రాంతీయ కమిటీ నాయకులు రైతువాణి డైరీ, క్యాలెండర్లు ఆవిష్కరించారు.



వైఎస్సార్ టీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన డీఈవో రామారావు



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ సుజ్ఞానమ్మ

కోలాట గురువుకు సన్మానం



సుబ్బారావు దంపతులను సన్మానిస్తున్న ట్రస్ట్ సభ్యులు

అద్దంకి రూరల్: వందలాది మందికి కోలాటాన్ని నేర్పిన కోలాటం గురువు స్వర్ణ సుబ్బారావుకు ఆదివారం రాత్రి పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక మాధవస్వామి దేవస్థానంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పుట్టంరాజు రామచంద్రమూర్తి మాట్లాడుతూ 30 ఏళ్లుగా కోలాట భజనను వందలాది సమాజాలకు నేర్పుతూ ఇతర రాష్ట్రాల్లో కూడా తన శిష్యులచే ప్రదర్శనలు చేయిస్తూ అద్దంకికి మంచి పేరు తీసుకొచ్చారన్నారు. అనంతరం సుబ్బారావు దంపతులను దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీపీఎం సత్యనారాయణ, వారనాశి రఘురామశర్మ, లక్కరాజు శ్రీనివారావు, గాడేపల్లి దివాకర దత్తు, చందూరి మురళీసుధాకరరావు, కాండకావూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.